తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
24 మార్చి 2026
సంపుటి 03
సంచిక 165
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు

- స్పీకర్‌కు నోటీసు అందజేసిన కేటీఆర్
- అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరిన బీఆర్ఎస్ నేతలు
- గ్యారంటీల అమలుకు చట్ట పరిరక్షణ లక్ష్యంగా బిల్లు



**హైదరాబాద్, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సం తరించుకున్న ఆరు గ్యారంటీల అంశంపై బీఆర్ఎస్ పార్టీ కీలక అడుగు వేసింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను

➢ మిగతా 2వ పేజీలో..





## ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

- బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం నిర్లక్ష్యం
- కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై తీవ్ర అసహనం
- అర్ధరాత్రి అయినా కోర్టుకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండేళ్లుగా తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడంలేదని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించగా, వారికి వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని గతంలోనే కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాలు ఇచ్చి ఏడాది గడిచినా ఇప్పటికీ బకాయిలు చెల్లించకపోవడంతో బాధితులు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాలని ముందే ఆదేశించింది. కానీ ఆదేశాలను పట్టించుకోకుండా ఆర్థిక కార్యదర్శి హాజరు కాకపోవడం న్యాయమూర్తిని తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది అసెంబ్లీ సమావేశాల కారణంగా ఆర్థిక కార్యదర్శి హాజరు కాలేదని కోర్టుకు

➢ మిగతా 2వ పేజీలో..



## మూసీ ప్రక్షాళనలో ప్రజలకు నష్టం ఉండదు: ముఖ్యమంత్రి భరోసా

- పరివాహక ప్రాంత ప్రజలకు మెరుగైన పునరావాసం హామీ
- ప్రాజెక్టుపై సలహాలు స్వాగతం అమలు చేస్తామని స్పష్టం
- హైదరాబాద్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు వెల్లడింపు

➢ మిగతా 2వ పేజీలో..

# ప్రపంచ శాంతికి గ్రహణం

- ఉత్సవ విగ్రహంలా మారిన ఐక్యరాజ్యసమితి!
- నిస్సహాయ స్థితిలో అంతర్జాతీయ సంస్థలు
- ముదురుతున్న యుద్ధ మేఘాలు
- సామాన్యుల ప్రాణాలకు రక్షణ కరువు
- భారత్ వంటి దేశాలకు దక్కని ప్రాతినిధ్యం



**డెస్క్, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలో మరో మహా సంగ్రామం రాకూడదని, దేశాల మధ్య తలెత్తే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ఉన్నత ఆశయంతో ఐక్యరాజ్యసమితి ఏర్పడింది. అయితే ప్రస్తుత 2026 నాటి పరిస్థితులను గమనిస్తే, ఆ ఆశయాలన్నీ అటకెక్కాయనిపిస్తోంది. ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య ఏళ్ల తరబడి సాగుతున్న యుద్ధం, మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య హార్ముజ్ జలసంధి వేదికగా చెలరేగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం అంచులకు నెట్టివేస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయాల్లో శాంతిని నెలకొల్పాల్సిన ఐక్యరాజ్యసమితి కేవలం ఖండనలు, ప్రకటనలకే పరిమితం కావడం విచారకరం. శక్తివంతమైన దేశాలు తమ ప్రయోజనాల కోసం అంతర్జాతీయ నిబంధనలను తుంగలో తొక్కుతున్నా, ఐరాస కేవలం ఒక ప్రేక్షక పాత్రకు మాత్రమే పరిమితమవ్వడం ఆ సంస్థ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. భద్రతా మండలిలో చర్చలు కేవలం మాటల యుద్ధాలకే పరిమితమవుతున్నాయి తప్ప, యుద్ధ భూమిలో రక్తం చిందకుండా ఆపే సాహసోపేతమైన నిర్ణయాలు వెలువడడం లేదు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఉన్న ఐదు శాశ్వత సభ్య దేశాలకు ఉన్న 'వీటో' అధికారం నేడు ప్రపంచ శాంతికి అతిపెద్ద అడ్డంకిగా మారింది. ఏదైనా ఒక దేశం దురాక్రమణకు పాల్పడినప్పుడు దానిని అడ్డుకోవడానికి చేసే తీర్మానాలను, ఆ దేశానికి మద్దతు ఇచ్చే మరో అగ్రరాజ్యం వీటో ద్వారా అడ్డుకుంటోంది. రష్యా-ఉక్రెయిన్ విషయంలో కానీ, ఇప్పుడు ఇరాన్ వ్యవహారంలో కానీ ఇదే పరిస్థితి పునరావృతమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా వలసవాదం పోయి, ప్రజాస్వామ్యం విస్తరించిన నేటి కాలంలో కూడా ఐరాస నిర్మాణం ఇంకా 1945 నాటి పాత పద్ధతుల్లోనే ఉండడం పెద్ద లోపం. భారత్ వంటి ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలు మరియు అత్యధిక జనాభా కలిగిన దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేకపోవడం వల్ల అంతర్జాతీయ నిర్ణయాల్లో సమతుల్యత లోపిస్తోంది. కేవలం కొన్ని దేశాల గుత్తాధిపత్యం నడుస్తుండడం వల్ల మిగిలిన ప్రపంచ దేశాల గొంతు ఐరాస వేదికపై వినిపించడం లేదు. ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు ఆసియా ఖండాలలోని మెజారిటీ దేశాల సమస్యల కంటే, అగ్రరాజ్యాల వ్యూహాత్మక ప్రయోజనాలకే ఈ సంస్థ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. యుద్ధాల వల్ల కేవలం సైనికులు మాత్రమే కాకుండా, లక్షలాది మంది సామాన్య ప్రజలు, మహిళలు, చిన్నారులు

➢ మిగతా 2వ పేజీలో..



## ఉద్యోగులకు డీఏ బకాయిలపై స్పష్టత.. త్వరలో చెల్లింపులు

- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన
- మూడు డీఏ బకాయిలను క్లియర్ చేయనున్నట్లు హామీ
- రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపులపై కూడా భరోసా

**హైదరాబాద్, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను త్వరలోనే చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిందని తెలిపారు. అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలే రూ. 4,571 కోట్ల వరకు ఉన్నాయని వివరించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బకాయిలను విడుదల చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించేందుకు

➢ మిగతా 2వ పేజీలో..

## ఖనిజ రంగంలో భారీ మార్పులు

- ఏడో విడత వేలం ప్రారంభం
- 19 కీలక ఖనిజ బ్లాక్‌లను వేలానికి కేంద్రం సిద్ధం
- ఆరు విడతల్లో 46 బ్లాక్‌ల విజయవంతమైన కేటాయింపు
- పారదర్శక విధానాలతో పెట్టుబడులకు ఊతం



**న్యూఢిల్లీ, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** దేశ ఖనిజ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. జాతీయ జిల్లా ఖనిజ

➢ మిగతా 2వ పేజీలో..




## దౌత్యం,చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యం

➢ 2వ పేజీలో..

- పశ్చిమాసియా పరిస్థితులపై లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన
- సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధమని స్పష్టం
- చమురు, ఎరువుల సరఫరాపై ప్రభుత్వం ముందస్తు చర్యలు

## ఎల్పీజీ సంక్షోభానికి ప్రత్యామ్నాయ మార్గాలు

- పీఎన్జీ విస్తరణపై సీఎం దృష్టి
- ప్రతి ఇంటికి పీఎన్జీ కనెక్షన్ లక్ష్యంగా కార్యాచరణ
- ఇండక్షన్, ఎలక్ట్రిక్ వంట పరికరాల వినియోగానికి ప్రోత్సాహం
- పంట నష్టం, టెక్నాలజీ వినియోగంపై సమీక్ష



**అమరావతి, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ

➢ మిగతా 2వ పేజీలో..

## మూసీ ప్రక్షాళనలో ప్రజలకు నష్టం ఉండదు: ముఖ్యమంత్రి భరోసా

- పరివాహక ప్రాంత ప్రజలకు మెరుగైన పునరావాసం హామీ
- ప్రాజెక్టుపై సలహాలు స్వాగతం అమలు చేస్తామని స్పష్టం
- హైదరాబాద్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు వెల్లడింపు

**హైదరాబాద్, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టు అమలులో పరివాహక ప్రాంత ప్రజలను ఎవరినీ నిరాశ్రయులను చేయబోమని, వారికి మరింత మెరుగైన వసతులతో పునరావాసం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సమాధానం ఇస్తూ, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు.

మూసీ ప్రక్షాళనకు సంబంధించిన ప్రణాళికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ప్రజలకు ఉపయోగపడే సూచనలు అందిస్తే వాటిని తప్పకుండా అమలు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టును ఆపాలని కాకుండా మెరుగుపరచే దిశగా సలహాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి సూచనలు స్వీకరిస్తామని వెల్లడించారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి విస్తృతంగా మాట్లాడారు. దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను ఉదాహరణగా తీసుకుంటూ, హైదరాబాద్‌ను మరింత మెరుగైన, జీవనానికి అనుకూల నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వంటి అంశాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం “తెలంగాణ రైజింగ్ 2047” దార్శనికతను వివరించిన ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి, కాలుష్య కారక పరిశ్రమలను బయటకు తరలించే చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. తద్వారా నగరాన్ని సేవల రంగ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని తెలిపారు. ఇక గోదావరి నీటిని నగరానికి తరలించి తాగునీటి అవసరాలు తీర్చడమే కాకుండా, మూసీ నదిలో నిరంతర ప్రవాహం కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ చర్యలతో నగరంలో పర్యావరణ పరిరక్షణతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మొత్తంగా మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి కీలకమని, ప్రజల సహకారంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు నష్టం కలగకుండా, మెరుగైన సదుపాయాలతో పునరావాసం కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మరోసారి హామీ ఇచ్చారు.

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు

➢ మొదటి పేజీ తరువాయి

కేవలం రాజకీయ వాగ్దానాలుగా కాకుండా చట్టబద్ధ హక్కులుగా మార్చాలనే ఉద్దేశంతో ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లు అమలులోకి వస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశాన్ని సభలో చర్చకు తీసుకురావడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం తన బాధ్యతలను మరింత పారదర్శకంగా నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు.స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులను కేటీఆర్ మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ చర్యతో ఆరు గ్యారంటీల అంశం అసెంబ్లీలో ప్రధాన చర్చాంశంగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామంతో రాష్ట్ర రాజకీయాల్లో చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆరు గ్యారంటీల అమలు, వాటికి చట్టబద్ధత కల్పించే దిశగా బీఆర్ఎస్ తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఉద్యోగులకు డీఏ బకాయిలపై స్పష్టత.. త్వరలో చెల్లింపులు

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డీఏ బకాయిల చెల్లింపులతో పాటు రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ఈ చెల్లింపులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంత ఊరట కలిగింది. త్వరలోనే డీఏ బకాయిలు విడుదలవుతాయన్న ఆశతో ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు.

## ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

➢ మొదటి పేజీ తరువాయి

తెలియజేశారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, అసెంబ్లీ సమావేశాలు ముందుగానే తెలుసు కాబట్టి కోర్టుకు సమాచారం ఇవ్వాల్సిందని స్పష్టం చేశారు. ముందస్తుగా తెలియజేసి ఉంటే మినహాయింపు ఇచ్చేవాళ్లమని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడం గంభీరమైన విషయమని, దీనిని తేలికగా తీసుకోబోమని న్యాయమూర్తి హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున సముచిత సమాధానం లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ధిక్కరణ చర్యలు తప్పవని సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు ఎంత రాత్రైనా ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని మరోసారి గుర్తుచేసింది. ఈ పరిణామం రాష్ట్ర పరిపాలనలో చర్చనీయాంశంగా మారింది.

# ఎల్పీజీ సంక్షోభానికి ప్రత్యామ్నాయ మార్గాలు



➢ మొదటి పేజీ తరువాయి

పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై ఆయన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలచాలని సీఎం సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వినియోగాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రోత్సహించాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 2.34 లక్షల పీఎన్జీ కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగిస్తున్నారని అధికారులు వివరించగా, దీనిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించారు.

శ్రీకాకుళం--కాకినాడ పైప్‌లైన్ పనులు నిలిచిపోవడంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును పునరుద్ధరించేందుకు కేంద్ర మంత్రికి తక్షణమే లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. వాణిజ్య రంగంలో సహజ వాయువు వినియోగాన్ని పెంచేందుకు ‘నేచురల్ గ్యాస్ పాలసీ’ని వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టాలని తెలిపారు. అత్యవసర రంగాలకు గ్యాస్ సరఫరాపై కూడా సీఎం దృష్టి సారించారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యత క్రమంలో ఎల్పీజీ సిలిండర్లను సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ జరుగుతున్నాయని, మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టంపై పూర్తి స్థాయి నివేదికను ఈ నెల 26లోగా సమర్పించాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ, ఉత్పాదన పెరిగిన నేపథ్యంలో పంటల నిర్వహణ, పంటల మార్పిడి విధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు నష్టం తక్కువయ్యేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై సీఎం ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో తిరుమలలో దర్శనాల నిర్వహణ మెరుగుపడిన ఉదాహరణను ప్రస్తావించారు. క్యూలైన్ల నిర్వహణలో మెరుగుదలతో భక్తుల నిరీక్షణ సమయం తగ్గి, అదనంగా 20 శాతం దర్శనాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఇదే తరహాలో ఇతర శాఖలు కూడా ఏఐ వినియోగాన్ని పెంచాలని సూచించారు.ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీటీవీల ద్వారా వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో బ్యాండ్‌విడ్త్ పెంచి, డేటాను సమర్థంగా ఉపయోగించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# ఖనిజ రంగంలో భారీ మార్పులు

➢ మొదటి పేజీ తరువాయి

ఫౌండేషన్ సదస్సు 2026లో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఏడో విడత కీలక ఖనిజ బ్లాక్‌ల వేలాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ విడతలో మొత్తం 19 ఖనిజ బ్లాక్‌లను వేలానికి ఉంచుతున్నట్లు తెలిపారు. దేశంలో ఖనిజ వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా పెంచడమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని వివరించారు. ఇప్పటివరకు నిర్వహించిన ఆరు విడతల వేలాల్లో మొత్తం 46 ఖనిజ బ్లాక్‌లు విజయవంతంగా కేటాయించబడ్డాయని మంత్రి వెల్లడించారు. ఈ ప్రక్రియ ద్వారా దేశ ఖనిజ రంగంలో పారదర్శకత పెరిగిందని, కొత్త పెట్టుబడిదారులకు అవకాశాలు విస్తరించాయని తెలిపారు. ముఖ్యంగా ఈసారి కొత్త అన్వేషణ సంస్థలు గుర్తించిన బ్లాక్‌లను కూడా వేలంలో చేర్చడం ద్వారా పోటీని మరింత పెంచుతున్నామని పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రధానమంత్రి నాయకత్వంలో ఖనిజ రంగంలో సంస్కరణలు వేగంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పారదర్శక విధానాలు, సాంకేతిక వినియోగం, సమర్థవంతమైన పరిపాలనతో ఈ రంగం అభివృద్ధి దిశగా పయనిస్తున్నట్లు తెలిపారు. తక్కువ కాలంలోనే అనేక కీలక మార్పులు సాధించామని, ఖనిజ వనరుల వినియోగం, అన్వేషణ, కేటాయింపు ప్రక్రియల్లో స్పష్టత తీసుకువచ్చామని వివరించారు. ప్రైవేట్ రంగం ఈ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి తెలిపారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా ఖనిజ రంగంలో మరింత వృద్ధిని సాధించవచ్చని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధిలో ఖనిజ రంగం కీలక భాగమని, ఈ రంగంలో చేపడుతున్న సంస్కరణలు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తాయని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఖనిజ వనరుల వినియోగం మరింత పెరిగి దేశ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రపంచ శాంతికి గ్రహణం

➢ మొదటి పేజీ తరువాయి

బలైపోతున్నారు. ఆహార భద్రత దెబ్బతిని ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసు విచ్ఛిన్నమవుతోంది మరియు చమురు ధరల పెరుగుదల వల్ల సామాన్యుడి బతుకు భారమవుతోంది. ఇంత జరుగుతున్నా, యుద్ధం చేస్తున్న దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించడంలో లేదా వారిని చర్చల టేబుల్ వద్దకు తీసుకురావడంలో ఐరాస దౌత్యం విఫలమవుతోంది. ఐరాసకు సొంతంగా శాంతి పరిరక్షక దళాలు ఉన్నప్పటికీ, అవి కేవలం రక్షణ చర్యలకే తప్ప యుద్ధాన్ని ఆపే స్థాయిలో లేవు. దీనివల్ల బలమున్న దేశం బలహీనమైన దేశంపై దాడి చేయడం అనేది ఒక సాధారణ అంశంగా మారిపోయింది, ఇది అంతర్జాతీయ అరాచకత్వానికి దారితీస్తోంది. బాంబుల వర్షంలో చిక్కుకున్న పౌరులకు రక్షణ కల్పించడంలో గానీ, వారికి అవసరమైన మానవతా సాయాన్ని అందించడంలో గానీ అంతర్జాతీయ సంస్థలు ఆశించిన స్థాయిలో స్పందించలేకపోవడం విచారకరం. అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసే ఆదేశాలను కూడా దేశాలు లెక్కచేయడం లేదంటే, అంతర్జాతీయ చట్టాలకు ఎంతటి దుస్థితి పట్టిందో అర్థం చేసుకోవచ్చు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నేడు పెనవేసుకుపోయి ఉంది, కాబట్టి ఒక చోట జరిగే యుద్ధం ప్రపంచమంతా ప్రభావం చూపుతోంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల వల్ల హార్మూజ్ జలసంధి మూతపడితే చమురు ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండవు, ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఇలాంటి ఆర్థిక సంక్షోభాలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఐరాసపై ఉంది, కానీ అగ్రరాజ్యాల మధ్య ఉన్న పంతాలు వ్యాపార మార్గాలను దెబ్బతీస్తున్నా ఐరాస మౌనంగా ఉంటోంది. ఆయుధాల పోటీని నియంత్రించడంలో కూడా ఐరాస పాత్ర శూన్యంగా మారింది మరియు అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టే ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. శక్తివంతమైన దేశాలు తమ ఆయుధ సంపత్తిని పెంచుకుంటూ పోతుంటే, వాటిని ప్రశ్నించే ధైర్యం ఈ సంస్థకు లేదు. అంతరిక్షంలో ఆయుధాల మోహరింపు నుండి సైబర్ యుద్ధాల వరకు నేడు ముప్పు అనేక రూపాల్లో ఉంది, కానీ ఐరాస యంత్రాంగం పాతకాలపు పద్ధతుల్లోనే పనిచేస్తుండడం వల్ల ఆధునిక కాలపు సవాళ్లను ఎదుర్కోలేకపోతోంది. చివరగా, ఐక్యరాజ్యసమితి కేవలం ఒక భవనంలా లేదా చర్చా వేదికలా మిగిలిపోకూడదంటే తక్షణమే సమూలమైన సంస్కరణలు చేపట్టాలి. వీటో అధికారాన్ని నియంత్రించడం లేదా సభ్య దేశాల సంఖ్యను పెంచడం ద్వారా మరింత ప్రజాస్వామ్యబద్ధంగా మార్చాలి. అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పులను ప్రతి దేశం తప్పనిసరిగా పాటించేలా కఠిన నిబంధనలు తీసుకురావాలి, లేనిపక్షంలో గతంలో ‘లీగ్ ఆఫ్ నేషన్స్’ ఎలాగైతే రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఆపలేక అంతరించిపోయిందో, ఐరాస కూడా అదే బాటలో పయనించే ప్రమాదం ఉంది. ప్రపంచ శాంతి అనేది కేవలం కాగితాల మీద ఉండే నినాదం కాకుండా, చేతల్లో చూపాల్సిన బాధ్యత ఐరాస మరియు ప్రపంచ దేశాల పైన ఉంది. మానవజాతి మనుగడ కోసమైనా అంతర్జాతీయ సంస్థలు తమ నిస్సహాయతను వీడి క్రియాశీలకంగా మారాల్సిన సమయం ఆసన్నమైంది. రాబోయే తరాలకు యుద్ధాలు లేని ప్రపంచాన్ని అందించాలంటే, ఇప్పటికైనా అంతర్జాతీయ సంస్థలు నిద్ర మేల్కొని అగ్రరాజ్యాల ఆధిపత్యాన్ని ప్రశ్నించే స్థాయికి ఎదగాలి.

## దౌత్యం,చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యం

- పశ్చిమాసియా పరిస్థితులపై లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రకటన
- సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధమని స్పష్టం
- చమురు, ఎరువుల సరఫరాపై ప్రభుత్వం ముందస్తు చర్యలు

**న్యూఢిల్లీ, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఈ సంక్షోభాన్ని యుద్ధంతో కాకుండా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం భారత్ నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, వాటి ప్రభావం దీర్ఘకాలం కొనసాగవచ్చని హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ దళాల దాడులు, హార్మూజ్ జలసంధి మూసివేతతో అంతర్జాతీయంగా చమురు సరఫరాపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో, భారత్ పరిస్థితిని సమగ్రంగా పర్యవేక్షిస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను కొందరు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉన్నందున దేశంలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. దేశం మొత్తం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ ముందుగానే సిద్ధమైందని ప్రధాని తెలిపారు. గత దశాబ్దంలో ముడి చమురు నిల్వల సామర్థ్యాన్ని పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ వద్ద సుమారు 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఇవి ఆయిల్ కంపెనీల నిల్వలకు భిన్నమని తెలిపారు. అలాగే రిఫైనరీ సామర్థ్యాన్ని కూడా గత 11 సంవత్సరాల్లో పెంచుకున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంపై కూడా ఈ సంక్షోభ ప్రభావం పడే అవకాశం ఉందని, అయితే రైతులకు అవసరమైన ఎరువులను సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రధాని స్పష్టం చేశారు. కోవిడ్ సమయంలో లాగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

## బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు- రాధారపు అశోక్



**తరంగాలు, మార్చి:23, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఘోరంగా విఫలమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా ఖానాపురం మండల బిజెపి నాయకులను అరెస్టు చెయ్యడాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్ల కాంగ్రెస్ పాలన అంటే వంచన, దగా మరియు నమ్మకద్రోహం రైతును నమ్మించి గొంతు కోశారన్నారు. మహిళలను అబద్దాలతో మోసం చేశారు. యువత భవిష్యత్తును అగమ్య గోచరంగా మార్చారని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్ల ఆశలపై నీళ్లు చల్లారని,6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాలు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా తెలంగాణ సమాజంలోని ప్రతీ వర్గాన్ని కాంగ్రెస్ నిలువునా వంచించిందని 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామన్న హామీలు, నేడు అవినీతి, అరాచకం, కమీషన్ల రాజ్యం గా మారాయి అన్నారు. ప్రజా కంటక పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ సన్నద్ధమైందని నిలదీద్దాం.. గల మెత్తుదాం అనే నినాదంతో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ, అవినీతి సర్కార్ కు కనువిప్పు కలిగించేలా ప్రజల పక్షాన బిజెపి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శులు కలకోటి సహదేవ్, ఆనబత్తుల విజయ్, మండల ఉపాధ్యక్షులు వేల్పుల చంద్రశేఖర్, నాయకులు అజ్మీరా రమేష్, షేక్ ఖలీల్, నారగోని సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు,ఏ ఎమ్ సి వైస్ చైర్మన్- శాఖమూరి హరిబాబు



**తరంగాలు, మార్చి:23, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం పరిధిలో ప్రజలు పలు అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి నిధులను ఖానాపురం మండల వ్యాప్తంగా 10 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన పలువురు కాగితాల పూర్ణాచారి 30,000, గుగులోతు ఈర్య 33000, జాటోతు రాజు 22,500, యడ్ల సునీత 37000, పెండ్లి ఆనంద్ 34000 నేడు చెక్కుల రూపంలో సహాయం పొంది ఆనందం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, ఆత్మ నియోజకవర్గ చైర్మన్ యడ్ల బిక్షం రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, వార్డ్ సభ్యుడు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, వార్డు సభ్యుడు మల్లికార్జున్, మండల నాయకుడు వేణుగోపాల్, కందుల సాంబయ్య, కామణి శంకర్ పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర కరపత్రం, వాల్ పోస్టర్ ఆవిష్కరణకై హిందూ బంధువులకు ఆహ్వానం




**తరంగాలు, మార్చి:23, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 2 ఏప్రిల్ 2026 గురువారం రోజున హనుమాన్ జయంతి పురస్కరించుకొనే సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర శివాంజనేయ స్వామి దేవాలయంలో ప్రారంభించి విజయవంతంగా 5 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ 5 వ సంవత్సరం 1000 మంది హిందూ బంధువులతో విజయవంతం చేసే దిశగా బజరంగ్ దళ్ అడుగులు వేస్తూ 24 మార్చి 2026 మంగళవారం ఉదయం 9:00 గంటలకు హనుమాన్ శోభాయాత్ర కరపత్రం, వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున హిందూ సోదరులు, యువజన సంఘాలు, హనుమాన్ భక్తులు, అయ్యప్ప భక్త మండలిలు, పట్టణంలోని అన్ని దేవాలయ కమిటీలను, హిందూ బంధువులను విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆహ్వానిస్తుంది.

# ప్రజావాణి దరఖాస్తులు, పెండింగ్ ఫైళ్లను తక్షణమే పరిష్కరించాలి

- అన్ని వసతి గృహాలలో పక్కాగా కామన్ డైట్ మెనూ పాటించే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలి
- షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులు, వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,**



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 23, తరంగాలు** :సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ స్వయంగా గూగుల్ మీట్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తరంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,తహసిల్దారులు, కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేసి, కామన్ డైట్ మెనూ, త్రాగునీరు, దుస్తులు, తదితర సౌకర్యాలను కచ్చితంగా తనిఖీ చేయాలని, వసతి గృహాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన "కీ "సంబంధిత అధికారి వద్ద ఉంచుకోవాలని సూచించారు,ప్రతి మెనూ గూగుల్ ఫోటో, జియో ట్యాగింగ్, తెప్పించుకోవాలని, షెడ్యూల్ ప్రకారం ఆర్బిఎస్కే, వైద్య క్యాంపుల ద్వారా పిల్లలకు భోజనం సిద్ధం చేసే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజన్ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు.ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆవుల పద్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అధికారులు తెలియజేయగానే తమకు ఉన్న పాత ఇల్లును కూల్చివేశామని కానీ ఇప్పుడు అది వేరే స్టేజీ లో ఉందని మంజూరు చేయలేదు తమకు పూర్వం ఎటువంటి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తమ సమస్య పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన ఉప్పలయ్య తనకు శనిగపురం గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్లలోని భూమిని ఆన్ లైన్ చేసి తనకు కొత్త పట్టా పాసుపుస్తకము ఇప్పించగలరని అన్నారు.మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన కె.వెంకటాద్రి 2023 సంవత్సరంలో ప్రమాదం జరిగి కుడి కాలు, చేయి విరిగిందని తనకు సదరం ద్వారా జారీచేసిన సర్టిఫికేట్ ద్వారా వికాలాంగుల పించను ఇప్పించగలరని కోరారు.ఏగార్ల మండల కేంద్రానికి చెందిన సుందర్ తాను పుట్టుకతోనే వికాలాంగుడినని తాను చిన్నపాటి ఉద్యోగంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తనకు గార్ల మండల కేంద్రంలో సి.ఎస్.సి కేంద్రానికి అనుమతించి తన కుటుంబం ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన ( 146 ) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయం



- వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్.
- రైతే దేశానికి వెన్నుముక
- గడ్డి మందు నివారణకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి. 23, తరంగాలు:రైతు సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ద్యేయమని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ ప్రభుత్వమని, రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరి పంటనే కాకుండా వాణిజ్య పంటల వైపు రైతులను మళ్ళించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అధిక లాభాలు కలిగిన ఆయిల్ పామ్, అంతర్ పంటల వేయడం ద్వారా రైతులు మరింత ముందుకు సాగుతారని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో సారవంతమైన నేలలు ఉన్నాయని అందుకు తగిన విధంగా పంటలు వేయాలని ఆర్టికల్చర్, అగ్రికల్చర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి వారికి అవగాహన కల్పించాలన్నారు.గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో క్షణిక ఆవేశంతో గడ్డి మందు సేవించి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తొందరపాటు నిర్ణయాల వలన వారి జీవితాలను అగమ్య గోచరంలో వేసుకోవడం జరుగుతుందన్నారు.గడ్డి మందు నివారణకు కోసం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ ను కలిసి కోరడం జరిగిందని అన్నారు. వివిధ కారణాల వలన ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ చేదోడువాదోడుగా ఉందని అన్నారు. నాణ్యమైన విత్తనాలు ఎరువుల ఉత్పత్తికి సంబంధించి ఫర్టిలైజర్ షాపులు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,
రైతు భరోసా, రైతు బీమా, పెట్టుబడి సహాయం, సన్నవడ్లకు 500 బోనస్, తదితర పథకాలను అందిస్తున్నామని చెప్పారు.ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ దేశానికి రైతు ఆదర్శమని రైతుకు సంబంధించి ఎక్కడ లేని విధంగా వారి సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు, జిల్లాలో చిన్న చిన్న కలహాలు, కుటుంబ సమస్యలతో గడ్డి మందు సేవించి చనిపోవడం జరుగుతుందని, అలాంటి తొందర పాటు నిర్ణయాలు తప్పు అని భావించారు,రైతు, ఎస్సీ, ఎస్టీ బహుజనల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు, అధిక మోతాదులో ఎరువులు ఫర్టిలైజర్స్ వినియోగిస్తే భూమి యొక్క సారవంతమైన బలాన్ని కోల్పోవడం జరుగుతుందని, తగిన మోతాదులో మాత్రమే ఎరువులను వినియోగించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, కమ్యూనిటీ సభ్యుల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ కమిషన్, రైతు కమిషన్ సభ్యులు వారి కృషి కోసం నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేశారు.ఈ సమావేశంలో డిఏఓ సరిత, హార్టికల్చర్ అధికారి మరియన్న,జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్ఎంవో డాక్టర్ జగదీష్, ఏ డి ఏ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు



**కసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 23, తరంగాలు:**వేం నరేందర్ రెడ్డిని డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులుగా అపూర్వ సేవలందించిన అభివృధి ప్రదాత, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలిలోని వారి నివాసంలో కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## లచ్చ నాయక్ చిత్రపటానికి మంత్రి సీతక్క,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ నివాళి





- హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన సీతక్క, ఉమా మురళీ నాయక్..
- లచ్చ నాయక్ మృతి పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సంతాపం..

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 23, తరంగాలు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పితృవియోగం పట్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. ఆయన తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల కన్నుమూయడంతో గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం మచ్చర్లకు చేరుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క, ఉమా మురళీ నాయక్ పరామర్శించి వారిని ఓదార్చారు. తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబం అంతా ధైర్యంగా ఉండాలని వారు కోరారు. ఒక ఆత్మీయ నాయకుడి కుటుంబంలో జరిగిన ఈ నష్టం తమను కలిచివేసిందని పేర్కొంటూ తమ సానుభూతిని తెలిపారు.ఈ పరామర్శలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చెర్మన్, వ్యాప్తంగా ఉన్న కార్పొరేటర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లచ్చ నాయక్ సేవలను స్మరించుకున్నారు. గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరూ హుస్సేన్ నాయక్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ ల అభివృద్ధే ధ్యేయం

- మట్టయాదమ్మ వెంకటయ్య గౌడ్.



**కల్వకుర్తి మార్చి 23 మన తరంగాలు ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సి.సి రోడ్డునుప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎమ్మెల్యేకసిరెడ్డినారాయణరెడ్డి వెల్దండ మండలంలో ఉన్న గ్రామాల అభివృద్ధి కావడానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన నాయకత్వంలో వెల్దండ మండల కేంద్రంలోని గ్రామాలలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి ద శ్రేయస్సే ధ్యేయంగాముందుకు సాగుతున్నామని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు.వెల్దండ మండల కేంద్రంలో సోమవారం రెండవ వార్డు లో సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు.వెల్దండ మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దడమే తన బాధ్యతగాముందుకెళ్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్, పాలాది మల్లీశ్వరి రంగనాథం ,గ్రామ కార్యదర్శి గిరి గౌడ్,ముదికొండ రమేష్,మారేపల్లి శ్రీను,శిరుశనగండ్ల శేఖర్,రవీందర్ రెడ్డి,బయ్య మల్లయ్య,ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి బీఆర్ఎస్ లోకి బారీ చేరికలు

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన 8వ వార్డ్ కౌన్సిలర్ పిల్లి దేవేందర్, యువకులు



కల్వకుర్తి.మార్చి 23.తరంగాలు ప్రతినిధి:

కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఎనిమిదో వార్డ్ మెంబర్ పిల్లి దేవేందర్ తో పాటు గంగాపురం శేఖర్,రోహిత్ సింగ్ యువకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎనిమిదో వార్డు కౌన్సిలర్ పిల్లి దేవేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టాడని, బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు.వెల్దండ మండల కేంద్రం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా రావడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ వెల్దండ మండల కేంద్రంలో సి.సి.రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరెన్నో అభివృద్ధి పనులు జరిగాయి అంటే బిఆర్ఎస్ హయాంలోనే జరిగాయని బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పిల్లి దేవేందర్. అలాగే యువకులు గంగాపురం శేఖర్. రోహిత్ సింగ్ లను పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి లింగం,వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ఇ,సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్.,12వ వార్డ్ కౌన్సిలర్ శేఖర్, జంగిలి యాదగిరి.,జంగిలీ ప్రసాద్, కోట్ల శేఖర్,జంగిలి ఆనంద్, ఉడుత శేఖర్,సైదులు, బీ ఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన గటిక అజయ్ కుమార్



**తరంగాలు, మార్చి:23, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి** :నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలోని గేటుపల్లి ప్రాంతం దగ్గర ప్రస్తుతం ఉన్న గేట్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి పనులు నడుస్తున్న సందర్భంగా గేటుపల్లి, గొల్లపల్లి, చంద్రుగొండ, గ్రామాల రైతులు పొలాల వద్దకు, చెరువుల, బావుల వద్దకు వెళ్ళుటకు మార్గం లేనందున రైతులు ఇబ్బందులకు గురవుతున్న కారణంగా నూతన మార్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ మెంబర్ గటిక అజయ్ కుమార్, సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ డివిజన్ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, గొల్లపల్లి సర్పంచ్ మైల కుమారస్వామి, ఉప సర్పంచ్ కత్తుల సదానందం, మూడు అఖిల్, భూక్య జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ గా పెంతల్ రాజ్ కుమార్



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 23,(తరంగాలు)**: మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్ ని జఫర్ఘడ్ మండల కన్వీనర్ గా మాజీ తెలంగాణా రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నియమించడం జరిగింది.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన వాలీబాల్ యూత్ సభ్యులు




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 23,(తరంగాలు)**: హిమ్మత్ నగర్ గ్రామంలో ఇటీవలే గుండెపోటుతో మరణించిన చెంచు లచ్చమ్మ కుటుంబానికీ హిమ్మత్ నగర్ గ్రామ వాలీ బాల్ యూత్ తరపున తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కేజీలా బియ్యం ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు.పిట్టల నాగరాజు,ఉపధ్యక్షులు. చిడిమిల్ల మల్లన్న,యూత్ సభ్యులు రాజు, మోహన్ కృష్ణ, రామకృష్ణ, సాంబరాజు, రంజిత్, శివమణి, నితిన్, నాగరాజు, మహేష్, నాగరాజు, జశ్వంత్, అభిలాష్, పాల్గొన్నారు. అధ్యక్షులు అలాగే గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తామని యూత్ సభ్యులు తెలిపారు.

## సమాజ శ్రేయస్సు కోసం కలసి పనిచేద్దాం

- మా వార్డు మా భాద్యత
- మా వార్డుని ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతాం
- ప్రతిజ్ఞ పూనిన కేసముద్రం మున్సిపాలిటీ 8, 9వ వార్డు ప్రజలు
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరిక మేరకు మొదలైన మార్పు
- కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్



కేసముద్రం, మార్చి 23,తరంగాలు : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 8వ మరియు 9వ వార్డుల ప్రజలు సోమవారం ఒక ముఖ్యమైన సామూహిక తీర్మానం చేశారు. రోడ్డు భద్రత, యువత భవిష్యత్తు మరియు సమాజ శ్రేయస్సు దృష్ట్యా, వార్డుల నివాసితులు అందరూ కలిసి కొన్ని కీలక నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.మొన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లో జిల్లా లోని అన్ని గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, చైర్మన్ లతో నిర్వహించిన మన ఊరు మన బాత్యత కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, కోరిక మేరకు ప్రజలు ప్రజాప్రతినిధులు తీర్మానం చేసుకువడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ఇకపై తమ వార్డుల్లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిర్ణయించుకున్నారు. అలాగే కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అంగీకరించారు.అదేవిధంగా తమ వార్డుల్లో గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ, ఎవరూ గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వైపు వెళ్లకూడదని సంకల్పించారు. ఇప్పటికే అలాంటి అలవాట్లు ఉన్నవారిని గుర్తించి, వారికి కౌన్సెలింగ్ మరియు రీహాబిలిటేషన్ చర్యలు చేపట్టి, మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.తమ వార్డ్ యందు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయాలతో తమ వార్డులను సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు ఆదర్శప్రాయమైన సమాజంగా తీర్చిదిద్దాలని వార్డు ప్రజలు సంకల్పించారు. అందరూ ఒకే మాట మీద ఉండి, ఈ తీర్మానాలను కచ్చితంగా అమలు ఏప్రిల్ 2 నుండి 15 రోజుల పాటు అందరికి హెల్మెట్ వాడడం ఒక అలవాటు గా మారేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం సీఐ. సత్యనారాయణ, ఎస్సై.క్రాంతి కిరణ్, ప్రజాప్రతినిధులు కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,వార్డ్ కౌన్సిలర్ వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, కనుకుల సుభద్ర రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ సంకేపల్లి నారాయణరెడ్డి, ముదిరెడ్డి రగోతం రెడ్డి, ఉల్లి వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథులుగా పాల్గొని పోలీస్ శాఖ వారు సూచించిన మూడు అంశాలలో ఒకటి సీసీ కెమెరాల ఏర్పాటు పై కే సముద్రం విలేజ్ ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు వారి వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ కార్యక్రమంలో హామీ ఇచ్చారు.



THARANGALU DAILY NEWS
మంగళవారం, 24 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# సేవా తత్వాన్ని సహించలేని ప్రత్యర్థి పార్టీ నాయకులా? అధికారులా

**ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలు ఆదరణ చూసి ఆయన చిత్రపటాన్ని తొలగించాలని పన్నాగాలు.**



**కల్వకుర్తి. మార్చి 23 తరంగాలు ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన అంబలి,చలివేంద్రం కేంద్రానికి అధిక మొత్తంలో ప్రజా ఆదరణరావడంతోసేవాభావాన్ని కూడా రాజకీయ రణరంగంగా మార్చుడానికి అధికారులుప్రయత్నిస్తున్నారని ఆర్యవైశ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంబలి, చలివేంద్ర కేంద్రంలో ఏర్పాటుచేసిన దాత చిత్రపటాన్ని తొలగించాలని ఓ అధికారి అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్యవైశ్య వర్గానికి చెందిన ఉద్యోగితో ఒత్తిడి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్యవైశ్యులు కార్యాలయ అధికారులపై అసహనంవ్యక్తంచేస్తున్నారు.మానవత్వం మరిచి సేవా తత్వాన్ని కూడా రాజకీయ కోణంలో చూస్తూ రాజకీయ రణరంగ మారుస్తున్నారని ఈ విషయాన్ని విన్న కల్వకుర్తి పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు వివిధ రూపాల్లో ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్నులతో ఇచ్చే పథకాలకే వారి సొంత సొమ్ము ఖర్చుపెట్టినట్టుగా వారి చిత్రపటాలను పెట్టుకుంటున్నారని, కానీ ఏలాంటి పదవి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ఎనలేని సేవలు చేస్తున్నారూ ఆయన సొంతంగా జేబులోనుండి ఖర్చులు భరిస్తూ సేవా కార్యక్రమం చేస్తుంటే అధికార పార్టీ నాయకులు అలాగే అధికారులుఓర్వలేకపోతున్నారా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో సత్యసాయి సేవా మందిరం వారుసత్యసాయిచిత్రపటాన్ని పెట్టి చలివేంద్రంలో త్రాగు నీటినిమాత్రమేఅందించేవారుఅప్పట్లో ఆయన చిత్రపటాన్ని పెట్టిసేవచేసేవారు.అధికారులు గతంలో ఎప్పుడు ఈ విధంగా వ్యవహరించలేదని, ప్రస్తుత అధికారుల వ్యవహార శైలిపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తు సేవా తత్వాన్ని రాజకీయ రణరంగంగా మార్చకూడదని,వివిధ పార్టీ నాయకులను ఆర్యవైశ్యులు వేడుకుంటున్నారు.

# చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి.23,తరంగాలు:**

చేపల వేట ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. నిత్యం చేపలు పట్టి కుటుంబాన్ని పోషించే ఆ యజమాని, అదే వల కాళ్లకు చుట్టుకుని ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయవిదారక ఘటన కేసముద్రం మండల పరిధిలోని అర్పణపల్లి శివారులో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతుని గడ్డకు చెందిన అలువాల సాయిబాబా (29), తండ్రి వెంకన్న, ముదిరాజ్ కులస్తుడు. వృత్తిరీత్యా మత్స్యకారుడైన సాయిబాబా ప్రతిరోజూ చేపలు పట్టి విక్రయించగా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించేవాడు. ఆదివారం (మార్చి 22) మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో, అర్పణపల్లి శివారులోని వట్టివాగు ఏరులో చేపలు పట్టడానికి వెళ్తానని భార్య ఉమకు చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు.ఏరులో చేపలు పట్టే క్రమంలో సాయిబాబా వలను వేస్తున్న క్రమంలో, ప్రమాదవశాత్తు ఆ వల తన కాళ్లకు చుట్టుకుపోయింది. నీటి ప్రవాహంలో తనను తాను నియంత్రించుకోలేక, వల నుండి బయటపడలేక నీటిలో మునిగి సాయిబాబా అక్కడికక్కడే మృతి చెందాడు.సాయిబాబా మృతితో హనుమంతుని గడ్డలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య ఉమతో పాటు ఐదేళ్ల కుమార్తె కారుణ్య, నాలుగేళ్ల కుమారుడు కౌశిక్ ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసముద్రం ఎస్సై కె. క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ మహా ధర్నాలో పాల్గొన్న మడత వెంకట్ గౌడ్

ఇల్లందు ప్రతినిధి మార్చి23,( తరంగాలు): బీసీ సంక్షేమం కోసం, ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్.



# ప్రతి విద్యార్థి భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ స్ఫూర్తితో ఆదర్శాలను, స్ఫూర్తి పొందాలి



**దంతాలపల్లి, మార్చి 28 తరంగాలు**

మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో భారత విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతిలో కోవత్తులు పట్టుకుని భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం ద్వారా ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురు నిలబడి తన ప్రాణాలను త్యాగం చేసిన భగత్ సింగ్ ఒక సాధారణ వ్యక్తి కాదని, ఆయన ఒక ఆలోచన, ఒక విప్లవ జ్యోతి అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాకుండా, సమానత్వం, దోపిడి రహిత సమాజం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రాసంగికమైందని స్పష్టం చేశారు. ఇప్పటి పాలక వర్గాలు భగత్ సింగ్ వంటి మహనీయుల పేర్లను ఉపయోగించుకుంటూ వారి ఆశయాలను పక్కన పెట్టడం దురదృష్టకరమని తీవ్రంగా విమర్శించారు. భగత్ సింగ్ కలలుగన్న సమాజం అంటే శ్రమజీవులకు గౌరవం, విద్యార్థులకు భవిష్యత్ భద్రత, రైతులకు న్యాయం కలిగిన సమాజమని, అలాంటి సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల పాత్రపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, విద్య కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజ మార్పు కోసం ఆయుధంగా మారాలని అన్నారు. అన్యాయాలు, అసమానతలు పెరుగుతున్న ఈ కాలంలో భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి యువకుడి బాధ్యతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం సందీప్ కోడిమణి ముత్యం గణేష్ అనిల్ పాల్వాయి సిద్దు చందు పాల్వాయి రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# నాగుల్ మీరా దర్గాలో శ్రీరామ వివాహ మహోత్సవ పట్టాభిషేకానికి ఏర్పాట్లు



**ఇల్లందు ప్రతినిధి23,( తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణం సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలో, వెలసిన నాగుల్ మీరా దర్గాలో శ్రీరామ వివాహ మహోత్సవం పట్టాభిషేకానికి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే దమ్మక్క అనునాయలు దమ్మక్క అదే విధంగా లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . 24వ తేదీ విగ్రహాలను దమ్మక్క అనునాయలు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక మండపం వద్ద సత్యనారాయణపురం మేళ తాళాలతో వైభవంగా తరలించనున్నారు.అనంతరం ధర్మక్క అనునాయలు 26వ తేదీ స్వామివారికి తలంబ్రాలను దర్గాలో జరిగే వివాహ మహోత్సవానికి తీసుకురానున్నారు. వివాహం అనంతరం 28వ తేదీ శ్రీరామ పట్టాభిషేకం నాగుల్ మీరా దర్గాలో అంగరంగ వైభవంగా జరగనుంది.

# భగత్ సింగ్ 95వ వర్ధంతి

**గ్రామ గ్రామాన కాగడాల ప్రదర్శన, సభలు, సమావేశాలు నిర్వహించశీడి సిపిఎం**



**ఇల్లందు ప్రతినిధి మార్చి 23, ( తరంగాలు):** భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో,సీపీఎం జిల్లా నేత అబ్దుల్ నబి, సీపీఎం పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన యువ కిషోరాలు, విప్లవవీరులు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్, రాజాగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు లోని మున్సిపల్ వార్డులు, గ్రామ గ్రామాన యువకులతో కాగడాల ప్రదర్శన, సభలు, సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వం కి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యశీ కోసం ఉరికంభం ఎక్కి దేశ విముక్తికి విప్లవ మార్గంలో ప్రయాణం చేసాడని , అలాంటి దేశాభక్తులను యువత ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు. సామ్రాజ్యవాదానికి,మతోన్మాదాన్ని వ్యతిరేకంగా పోరాడాలని అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ పై దాడులని వ్యతిరేకించాలని, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, షేక్ ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు,ఆర్బీజే రాజు, నాగరాజు,శ్రీనివాస్,హుస్సేన్,వెంకన్న, గోబ్రియ, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులు ఎర్ర వెంకట్రాం నర్సయ్య



**నర్సింహులపేట మార్చి 23 తరంగాలు**

మండల కేంద్రంలో సోమవారం ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్ర వెంకట్రాం నర్సయ్య ఉపాధ్యక్షులుగా ఆకుతోట నరేష్ కోశాధికారిగా అల్వాల నవీన్, ప్రధాన సలహాదారులుగా లూనావత్ నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎర్ర వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. యూనియన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అలువాల సాయి పార్థివదేహానికి పూలమాల నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షురాలు, ఉమా మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి.23, తరంగాలు:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 28వ వార్డు హనుమంతునీ గడ్డకు చెందినటువంటి ఆలవాల సాయి మరణించగా వారి యొక్క పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు ,డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ అర్పణపెల్లి వాగులో చాపలు పట్టే క్రమంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే వాగులో మరణించినటువంటి అలువాల సాయి మన మధ్యలో లేకపోవడం విషాదకరమని చాలా బాధాకరమని చింతించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ 28వ,వార్డు కౌన్సిలర్ బోళ్ళు రాజు, అదే విధంగా ,28వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జిలుగుల భాస్కర్ యాదవ్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు వివిధ వార్డుల కౌన్సిలర్లు నిమ్మల శ్రీనివాస్ , కార్యకర్తలు బంధుమిత్రులు పాత్రికేయులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## మిరియాలు ఆరోగ్యానికి సహజ ఔషధం

- జీర్ణక్రియకు బలమైన మద్దతు
- రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు
- సహజంగా శరీరాన్ని వేడిగా ఉంచే పదార్థం



**డెస్క్, మార్చి 23 (తరంగాలు ప్రతినిధి):** మన వంటింటిలో సాధారణంగా ఉపయోగించే మిరియాలు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. చిన్న గింజలుగా కనిపించే ఈ మసాలా పదార్థం శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ప్రాచీన కాలం నుంచే మిరియాలను ఔషధంగా ఉపయోగిస్తున్నారు. మిరియాల్లో ఉండే పిపరిన్ అనే పదార్థం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది కడుపు సమస్యలను తగ్గించి ఆహారం సులభంగా జీర్ణం కావడానికి దోహదం చేస్తుంది. అలాగే మిరియాలు ఆకలిని పెంచి జీర్ణవ్యవస్థను చురుకుగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా మిరియాలు కీలక పాత్ర పోషిస్తాయి. జలుబు, దగ్గు వంటి సమస్యల సమయంలో మిరియాల కషాయం తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని రోగాల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. అయితే మిరియాలను మితంగా వాడటం అవసరం. అధికంగా తీసుకుంటే కడుపు మంట వంటి సమస్యలు రావచ్చు. సరైన మోతాదులో ఆహారంలో చేర్చుకుంటే మిరియాలు ఆరోగ్యానికి మంచి సహాయకంగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎండాకాలంలో చెరుకు రసం శరీరానికి శక్తి నిచ్చే పానీయం


- తక్షణ శక్తి కోసం సహజ పరిష్కారం
- డీహైడ్రేషన్‌కు చెక్ పెట్టే చల్లని పానీయం
- పోషకాలతో నిండిన ఆరోగ్య రసం



**డెస్క్, మార్చి 23 (తరంగాలు గురు ప్రతినిధి):** ఎండాకాలంలో శరీరానికి చల్లదనం, తక్షణ శక్తి అందించే పానీయాల్లో చెరుకు రసం ప్రముఖంగా నిలుస్తుంది. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల శరీరంలో నీటి కొరత తగ్గి, అలసట దూరమవుతుంది. వేడి కాలంలో ఎక్కువగా బయట తిరిగే వారికి ఇది ఒక ఉత్తమమైన శక్తి పానీయంగా భావిస్తున్నారు. చెరుకు రసంలో సహజ చక్కెరలు సమృద్ధిగా ఉండటం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. అలాగే ఇందులో ఉన్న ఖనిజాలు, విటమిన్లు శరీరాన్ని తేమగా ఉంచడంలో సహాయపడతాయి. ఎండలో చెమటల వల్ల కోల్పోయే ఉప్పులు, ద్రవాలను భర్తీ చేయడంలో చెరుకు రసం కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియకు కూడా చెరుకు రసం మేలు చేస్తుంది. ఇది కాలేయానికి మద్దతు ఇస్తూ శరీరంలో విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అలాగే మూత్ర సంబంధ సమస్యలను తగ్గించడంలో కూడా ఇది ఉపకరిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. అందువల్ల వేసవిలో చెరుకు రసం తాగడం ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. అయితే పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. శుభ్రమైన ప్రదేశాల్లో తయారు చేసిన రసాన్ని మాత్రమే తాగాలి. అధికంగా తీసుకోవడం కాకుండా మితంగా తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని ఋలు సూచిస్తున్నారు.

## గుడ్లు ఆరోగ్యానికి అద్భుతమైన పోషకాహారం

- ప్రోటీన్ శక్తికి సహజ వనరు
- శరీర వికాసానికి కీలక పాత్ర
- సరైన మోతాదులో తీసుకుంటే మంచి ఫలితాలు



**డెస్క్, మార్చి 23తరంగాలు గురు ప్రతినిధి):** రోజువారీ ఆహారంలో గుడ్ల ప్రాముఖ్యత ఎంతో ప్రత్యేకం. సులభంగా లభించే ఈ ఆహార పదార్థం శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. ముఖ్యంగా ప్రోటీన్, విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉండటం వల్ల పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుడ్లు శక్తివంతమైన ప్రోటీన్ వనరుగా గుర్తింపు పొందాయి. శరీర కండరాల పెరుగుదల, కణాల పునరుద్ధరణలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి. అలాగే గుడ్లలో ఉన్న విటమిన్ డీ, బి12, ఐరన్ వంటి పోషకాలు ఎముకల బలానికి, రక్తహీనత నివారణకు సహాయపడతాయి. రోజూ ఒకటి లేదా రెండు గుడ్లు తీసుకోవడం ఆరోగ్యానికి ఉపయోగకరమని నిపుణులు సూచిస్తున్నారు. మెదడు ఆరోగ్యానికి కూడా గుడ్లు ఎంతో మంచివి. ఇందులో ఉన్న కొలిన్ అనే పోషకం జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అలాగే కళ్ల ఆరోగ్యాన్ని కాపాడే ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి పదార్థాలు కూడా గుడ్లలో లభిస్తాయి. అందువల్ల విద్యార్థులు, ఉద్యోగులు గుడ్లను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. అయితే గుడ్లను సరైన విధంగా వండుకుని తినడం అవసరం. అధికంగా వేయించిన లేదా నూనె ఎక్కువగా ఉపయోగించిన గుడ్లను తగ్గించడం మంచిది. సమతుల ఆహారంలో భాగంగా గుడ్లను తీసుకుంటే శరీరానికి పూర్తి స్థాయి పోషకాలు లభిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.

## చర్మం, జుట్టుకు కొబ్బరి నూనె వరం

- సహజ సౌందర్యానికి ప్రాచీన పరిష్కారం
- తేమ, రక్షణ కలిగించే సహజ గుణాలు
- సరైన విధంగా వాడితే అద్భుత ఫలితాలు



**డెస్క్, మార్చి 23 (తరంగాలు గురు ప్రతినిధి):** సహజసిద్ధమైన పదార్థాలతో అందాన్ని కాపాడుకోవాలనే ధోరణి రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కొబ్బరి నూనెకు ప్రత్యేక స్థానం ఉంది. పూర్వం నుంచి మన ఇళ్లలో ఉపయోగిస్తున్న ఈ నూనె చర్మం, జుట్టుకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ఉండే కొవ్వు ఆమ్లాలు, ముఖ్యంగా లారిక్ ఆమ్లం చర్మానికి తేమను అందించడమే కాకుండా రక్షణను కూడా కల్పిస్తుంది. చర్మ సంరక్షణలో కొబ్బరి నూనె ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇది చర్మానికి లోతుగా తేమను అందించి పొడిబారకుండా కాపాడుతుంది. మోకాళ్లు, మోచేతులు వంటి భాగాల్లో గట్టిపడిన చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. అంతేకాకుండా ఇందులోని బ్యాక్టీరియా నిరోధక గుణాలు చిన్నపాటి చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే మొటిమలు ఎక్కువగా ఉన్న వారు ముఖంపై అధికంగా వాడటం మానుకోవడం మంచిది. జుట్టు సంరక్షణలో కూడా కొబ్బరి నూనె ఎంతో ప్రయోజనకరం. ఇది జుట్టు వేర్లకు పోషణనిచ్చి బలంగా పెరగడానికి సహాయపడుతుంది. తలస్నానం ముందు కొద్దిసేపు మర్దన చేస్తే జుట్టు నారుగా, మెరుస్తూ ఉంటుంది. అలాగే చుండ్రు సమస్యను తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. జుట్టు తెగిపోవడం, పొడిబారడం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది మంచి పరిష్కారంగా నిలుస్తుంది. అయితే సరైన విధంగా వాడటం కూడా ముఖ్యమే. తక్కువ పరిమాణంలో ఉపయోగించడం మంచిది. చర్మం, జుట్టు స్వభావాన్ని బట్టి ఉపయోగించాలి. సహజసిద్ధమైన ఈ కొబ్బరి నూనెను సక్రమంగా వాడితే చర్మం, జుట్టు ఆరోగ్యంగా, అందంగా మారుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

## (బిజినెస్)గూగుల్ పే, ఫోన్ పే ఎక్కువగా వాడుతున్నారా జాగ్రత్త




**హైదరాబాద్, మార్చి 23 (తరంగాలు్ గురు ప్రతినిధి):**
దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకీ వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా గూగుల్ పే, ఫోన్ వంటి యాప్‌లు ప్రజల రోజువారీ జీవితంలో కీలక భాగంగా మారిపోయాయి. వీటి ద్వారా చెల్లింపులు చేయడం సులభం, వేగవంతం కావడంతో చాలా మంది పూర్తిగా ఈ డిజిటల్ విధానాలపైనే ఆధారపడుతున్నారు. అ ఖర్చు చేస్తున్నామో తెలుస్తుంది. కానీ యాప్‌ల ద్వారా చెల్లింపులు చేయడం సులభం కావడంతో తెలియకుండానే ఎక్కువగా ఖర్చు చేసే అవకాశం ఉంది. దీని వల్ల వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక దెబ్బతినే ప్రమాదం ఉంది.ఇక భద్రత పరంగా కూడా వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. ఫిషింగ్ లింకులు, నకిలీ కాల్స్, ఓటీపీ మోసాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో వినియోగదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో, చిన్న నిర్లక్ష్యమే పెద్ద నష్టానికి దారి తీస్తుంది. తెలియని లింకులపై క్లిక్ చేయడం, ఓటీపీలు పంచుకోవడం వంటి తప్పిదాలు డబ్బు కోల్పోయే పరిస్థితికి దారితీస్తాయి.అలాగే పూర్తిగా డిజిటల్ చెల్లింపులపైనే ఆధారపడటం కూడా సమస్యగా మారుతోంది. నెట్‌వర్క్ సమస్యలు లేదా సర్వర్లు డౌన్ అయినప్పుడు చెల్లింపులు చేయలేక ఇబ్బందులు ఎదురవుతాయి. అదనంగా, వినియోగదారుల వ్యక్తిగత డేటా సేకరణ, దాని గోప్యతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.అందుకే టెక్నాలజీ సౌకర్యాలను ఉపయోగించేటప్పుడు జాగ్రత్త అవసరం. అవసరమైనప్పుడే డిజిటల్ చెల్లింపులు చేయడం, సురక్షిత పద్ధతులను పాటించడం, అనుమానాస్పద లింకులు, కాల్స్‌ను దూరంగా ఉంచడం ద్వారా ఈ ప్రమాదాలను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తానికి, సౌలభ్యంతో పాటు భద్రతను కూడా సమానంగా పరిగణలోకి తీసుకోవడం అత్యవసరం.

## మేరా యువ భారత్ ఆధ్వర్యంలో పాదయాత్ర





**?వరంగల్ ప్రతినిధి,మార్చి 23, తరంగాలు :** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ల త్యాగాలను స్మరిస్తూ వరంగల్ జిల్లాలో షాహిద్ దివాస్ (అమరవీరుల దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవీలాల్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. 1931 మార్చి 23న అమరవీరులకు మరణశిక్ష అమలు చేసిన జ్ఞాపకార్థం కళాశాల విద్యార్థులతో కలిసి భారీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం దేశభక్తిపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నా భారత్ – నా బాధ్యత అనే నినాదంతో విద్యార్థులు శ్రమదానం చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి సేవా కార్యక్రమాల ద్వారా అమరవీరులకు గౌరవం అందించడమే కాకుండా, దేశ నిర్మాణంపై యువతను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.?ఈ సందర్భంగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ బి. సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, సామాజిక బాధ్యతతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, మేరా యువ భారత్ ప్రతినిధులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## (బిజినెస్) కుప్పకూలిన టమాటా ధరలు

హైదరాబాద్, మార్చి 23 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):

ఆంధ్రప్రదేశ్‌లో టమాటా ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. గత నెలలో కిలోకు రూ.60 వరకు పలికిన టమాటా ధర ఇప్పుడు కేవలం రూ.3కు పడిపోవడం సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిస్థితి వినియోగదారులకు లాభదాయకంగా మారినా, రైతులకు మాత్రం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.ప్రధానంగా మదనపల్లె మార్కెట్‌లో ధరలు పూర్తిగా పడిపోవడంతో యార్డులు వెలవెలబోతున్నాయి. సరైన ధర దక్కక రైతులు పంటను మార్కెట్‌కు తీసుకురావడానికే ఆసక్తి చూపడం లేదు.పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమాటా పంటను మార్కెట్‌కు తరలించేందుకు అయ్యే రవాణా ఖర్చులు కూడా రావడం లేదని వాపోతున్నారు. దీంతో కొంతమంది రైతులు తమ పంటను రోడ్ల పక్కన పారబోస్తుండగా, మరికొందరు కోత కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు.ప్రత్యేకంగా చిత్తూరు జిల్లాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఒకప్పుడు మంచి లాభాలు తెచ్చిన టమాటా పంట ఇప్పుడు రైతులను అప్పుల్లోకి నెట్టేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కనీస మద్దతు ధర (మీద్రా) ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే వ్యవసాయ రంగంలో ఈ



సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. మొత్తానికి, టమాటా ధరల ఈ భారీ పతనం రైతుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుండగా, వెంటనే పరిష్కారం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## రౌడీ జనార్ధన్ మూవీ కోసం విజయ్ కసరత్తు

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 24 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ప్రజావాణిలో 127 వినతులు

- స్వీకరణ--త్వరిత పరిష్కారానికి ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ ప్రతినిధి , మార్చి 23, తరంగాలు :** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 127 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 50, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 16, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖకు, అలాగే సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు పరిష్కరించుతూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్భంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, హాజరైన దరఖాస్తుదారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమం ఆలస్యం కావడంతో దరఖాస్తుదారులకు అరటిపండ్లు మరియు బట్టర్ మిల్క్ ప్యాకెట్లను పంపిణీ చేయగా, వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి



- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ ప్రతినిధి,మార్చి 23,తరంగాలు** : ఈ నెల 28వ తేది జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.సీపీ ఓ ప్రకటన చేస్తూ ఈ నెల 28, శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,

సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాల తయారీ





- ఇల్లంద గ్రామంలో వైభవంగా ఊరేగింపు

**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 23,తరంగాలు:** లోకకళ్యాణార్థం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మండలంలోని ఇల్లంద గ్రామం ముస్తాబవుతోంది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, స్వామివారి కళ్యాణంలో అత్యంత విశిష్టమైన గోటి తలంబ్రాల తయారీ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు , ఉత్సవ సమితి సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.

### ఘనంగా వడ్ల ఊరేగింపు

?సోమవారం సాయంత్రం గ్రామ ప్రజలందరి సమక్షంలో వేడుకలు మొదలయ్యాయి. గ్రామంలోని పంచముఖ హనుమాన్ ఆలయం నుండి పవిత్రమైన వడ్లను బాజాభజంత్రీలు, మేళతాళాల మధ్య ఊరేగింపుగా శ్రీరామ చంద్రస్వామి ఆలయం వరకు తీసుకువచ్చారు. మహిళల మంగళహారతులు, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.?గోటి తలంబ్రాల విశిష్టత?యంత్రాలతో కాకుండా, భక్తితో ప్రతి బియ్యాన్ని తన గోటితో ఒలిచి తీయడం ఈ సంప్రదాయం వెనుక ఉన్న ప్రత్యేకత. ఆలయానికి చేరుకున్న అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ ముగిసిన తర్వాత, గ్రామ మహిళలు సమూహంగా కూర్చుని వడ్లను గోటితో వలవడం ప్రారంభించారు. ఇలా ఎంతో నిష్ఠతో తయారు చేసిన తలంబ్రాలను శ్రీరామనవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ప్రధానంగా ఉపయోగిస్తారు.?ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ సమితి సభ్యులు మోడెం కుమారస్వామి, అడుప రాజు,రాయపురం కుమారస్వామి, పెంచాల కుమారస్వామి,చీపురు వెంకటస్వామి, శ్రీకాంత్,జోగుల ఎల్లస్వామి,సట్ల అనిల్,చిన్నపెల్లి శ్రీకాంత్ ,కన్నెబొయిన దుర్గయ్య,బొజ్జ సురేందర్,వేల్పుల కార్తీక్,మంచే విజయ,పోశాల అరుణ,అనుమాస స్వప్న,మురారికర్ సంధ్య,బైరి భాగ్యలక్ష్మి, రాయపురపు సంధ్య,తక్కలపెల్లి సుజాత,అబర్ల నిర్మల, పోశాల ఉపేంద్ర,కొంగ రజిత,పెంచికల హేమలత,బాలగొని మంజుల,సట్ల రేణుక,పెద్దగోని ప్రేమలత,బోయిన శ్రావణి,రజిత,రాధిక,సింధు,కీర్తన,శివాని, విరబోయిన రమ్య,శారదా,ఎడ్ల అరుణ,సట్ల మానస, లింగం స్వప్న, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. తమ చేతులతో వలచిన తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం జరగడం తమ గ్రామానికి శుభసూచకమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



# ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు





- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ

**హైదరాబాద్, మార్చి 23,తరంగాలు :** అక్రమ అరెస్టులతో ప్రజలపై చేసే పోరాటం ఆగదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు 6గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి అనే డిమాండ్‌తో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ ను అసెంబ్లీ ప్రాంతంలో అరెస్ట్ చేసి గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.అనంతరం వన్నాల వెంకట రమణ మాట్లాడుతూప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటం. అక్రమ అరెస్టులు, నిర్బంధాలు వంటి చర్యలతో ఈ ఉద్యమాన్ని అణచివేయాలన్న ప్రయత్నాలు ఎంత చేసినా, ప్రజల సమస్యలపై మా పోరాటం ఆగదు.అవినీతి, అరాచక, కమిషన్ల పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించారు.వారి వెంట రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షుడు కాంతి కిరణ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి , రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు ఆలే భాస్కర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు భాకం హరి శంకర్, శ్రీ బన్న ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మాదాసి రాజు , 46వ డివిజన్ అధ్యక్షుడు పిట్టల రమేశ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ ప్రతినిధి,23 మార్చి, తరంగాలు:బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో బాల్య వివాహాల నిరోధక చట్టం-2006కు సంబంధించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆవిష్కరించారు.మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో, మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా "బేటీ బచావో -- బేటీ పఢావో" కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్య వివాహాల నిరోధక అధికారులుగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్,



డివిజన్ స్థాయిలో ఆర్‌డీఓ/సబ్ కలెక్టర్, ప్రాజెక్టు స్థాయిలో సీడీపీవో, మండల స్థాయిలో తహశీల్దార్, సెక్టార్ స్థాయిలో ఐసీడీఎస్ సూపర్వైజర్, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి సీఎంపీవోగా వ్యవహరిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, డీఆర్‌డీఓ శ్రీను, పరకాల మరియు హనుమకొండ ఆర్‌డీఓలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, డీడబ్ల్యూఓ విశ్వజ, జీఈసీఓ సునీత, ఈఓ సింధు రాణి, మిషన్ కోఆర్డినేటర్లు కళ్యాణి, పావని తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 24 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# భారత జాతీయోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి




**యంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి**

హన్మకొండ ప్రతినిధి, మార్చి 23,తరంగాలు :భారత దేశ విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ నూనూగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికొయ్యలకు వేలాడిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి ,యువతకు స్ఫూర్తిదాయకమని యం సి పి ఐ యు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత జాతీయోద్యమ వీరులు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత జాతీయ ఉద్యమ వీరుల ఆకాంక్షలను పూర్తిగా విస్మరిస్తూ దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతూ, దేశ సంపదను స్వదేశీ ,విదేశీ కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వాలు దేశం లోని పేదలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్య ,వైద్యాన్ని అందించడం లో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. మోడీ ప్రభుత్వం దేశంలోని రాజ్యాంగ బద్ధ సంస్థలను చెప్పు చేతుల్లో పెట్టుకొని దేశ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ, పౌరుల ప్రజాస్వామిక హక్కులను, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని, దేశ లౌకిక వ్యవస్థను విచ్చిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అంటూ అన్యాయంగా ముద్ర వేసి అక్రమంగా జైల్లో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు.

దేశంలో నూతన జాతీయ విద్యా విధానం- 2020 అమలు పేరిట విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడుతున్నదని, పాఠ్యపుస్తకాల్లో నుంచి జాతీయ ఉద్యమ వీరుల పోరాట త్యాగాలను, సమానత్వాన్ని బోధించే సోషలిస్టు భావాలను, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాలను తొలగించి, కుల, మత, మనువాద, అశాస్త్రీయ భావాలను ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడి మత భక్తియే దేశభక్తి అనే భ్రమలను భావి భారత పౌరులకు కల్పిస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్య ,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్ -అమెరికా కొనసాగిస్తున్న యుద్ధోన్మాద దాడులను ఖండించాలని, దేశంలో రోజురోజుకు పెట్రేగిపోతున్న కుల, మతోన్మాద పాసిజాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాదం తిరుపతి,రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున,మాస్ సావిత్రి, మాలోతు రాజేష్ నాయక్, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, మాటెడ మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 23,తరంగాలు** : ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను అందించగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 127 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా త్వరగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తుల సమాచారాన్ని సంబంధిత అర్జీదారులకు ఆయా శాఖల అధికారులు తెలియజేయాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశంలో వివిధ మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు అంశం గురించి చర్చించడం జరిగిందని, కాజీపేట, హనుమకొండ, ధర్మసాగర్, వేలేరు, హసన్ పర్తి మండలాల తహసీల్దార్లు ఆరోగ్య ఉప కేంద్రాల కోసం స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడ

- ఆధునీకరణలో ఆలస్యం ఎందుకు? అంటూ లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**న్యూఢిల్లీ, మార్చి 23,తరంగాలు** : తెలంగాణలోని ఐటీఐలు, ఎన్ఎస్టీఐల స్థితిగతులు, వాటి ఆధునీకరణ అవసరంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా వరంగల్ నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.తెలంగాణలో పనిచేస్తున్న ఐటీఐలు, ఎన్ఎస్టీఐల సంఖ్య, అందిస్తున్న కోర్సులు, శిక్షణార్థుల నమోదు వివరాలను వెల్లడించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ ప్రాంతంలో ఆధునిక సాంకేతిక రంగాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నారా అనే అంశంపై కేంద్రాన్ని ప్రశ్నించారు. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, 3డీ ప్రింటింగ్ వంటి రంగాల్లో శిక్షణ విస్తరణపై చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాలు, ట్రైనర్ల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లపై కూడా వివరాలు తెలియజేయాలన్నారు.ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి కేంద్ర సహాయక శాఖ మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ, రాష్ట్రంలో 301 ఐటీఐలు పనిచేస్తున్నాయని, అందులో వరంగల్‌లో 30 ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మంది శిక్షణ పొందగా, వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అయితే కీలక అంశమైన కొత్త ఐటీఐలు, ఎన్ఎస్టీఐల స్థాపనపై ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్రం స్పష్టం చేసింది. వరంగల్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతానికి కేంద్రం నుంచి సరైన మద్దతు లభించడం లేదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. పీఎం-సేతు పథకం ద్వారా ఐటీఐల అభివృద్ధి జరుగుతోందని కేంద్రం చెప్పినా, రాష్ట్రానికి కొత్త సంస్థలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించడంలో కేంద్రం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలి


- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఈఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**హనుమకొండ ప్రతినిధి,23 మార్చి, తరంగాలు** : ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా(ఎస్ఐఆర్ ) ప్రక్రియ పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 65.69 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను అందించాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పూర్తి చేసేందుకు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వని రాజకీయ పార్టీల ప్రతినిధులు త్వరగా అందించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పరకాల, హనుమకొండ ఈఆర్వోలు/ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, అమరేందర్ రెడ్డి, శ్యాంసుందర్, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి,మార్చి 23,తరంగాలు** : నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం వరంగల్‌లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్లో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని కలెక్టర్ సందర్శించారు. నిర్మాణం పూర్తికి చేరుకున్న కార్యాలయ సముదాయాల్లో మూడు అంతస్తుల భవనాలను పరిశీలించి, పనులు పూర్తయిన నేపథ్యంలో వివిధ శాఖలకు గదుల కేటాయింపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని శాఖలు ఒకేచోట సమన్వయంతో పనిచేసే విధంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.అలాగే విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేసి కార్యాలయాలను వినియోగానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, రోడ్లు భవనాల శాఖ జిల్లా అధికారి రాజేందర్, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,23 మార్చి, తరంగాలు :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 59.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు.అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు ఉమారాణి, సుమ, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ రంజిత్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.